తో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

తో ప్రజలకు గోస

ఎస్‌కు అండగా ఉండాలి

మెజార్టీతో గెలిపించుకుందాం

గెరెడ్డి నిరంజన్‌రెడ్డి

మంచి చేసే
లవాలని..
స్తుకు ఓటేసి
ఆర్ఎస్‌పీని
ాలని మాజీ
ి పిలుపుని
లోని ఉప్ప
ాయకులతో
. ఈ సంద
.. కేసీఆర్
ా పించన్లు,
బతుకమ్మ
ఇలా ఎన్నో
దని.. ఆరు
ు గెలిపించి
ంచారు. ఆ
కరువును

తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. కరెంట్ లేక తాగు, సాగునీటికి ఇబ్బందులు తలెత్తాయని, పంటలు ఎండి పశువులకు మేత గా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాధించలేదన్నారు. ప్రజలు గతంలో చేసిన తప్పును ఎంపీ ఎన్నికల్లో చేయొద్దని.. కేసీఆర్ దీవించి పంపిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే.. తాను ఆయనకు తోడుగా ఉండి ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగిస్తానన్నారు. అనంతరం ఉపాధిహామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేసి ఆర్ఎస్‌పీని గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన వెంట పద్మశ్రీ బాలేశ్వర్‌రెడ్డి, జగత్‌రెడ్డి, ఎస్.రవీందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కరీంపాషా, పెంటన్న, బాబు రెడ్డి, నరసింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ మెజార్టీతో గెలిపించాలి

ంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

న్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

గర్‌కర్నూల్
ర్థి మల్లుర
సంఘం రా
రు. మండ
న్నారెడ్డి ఏఐ
రెడ్డితో కలి
ం నిర్వహిం
న మాట్లా

డుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో చేతిగుర్తుపై ఓటేసి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్‌గౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, జానకిరాంరెడ్డి, వెంకటేశ్, సుధాకర్‌రావు, శేషిరెడ్డి, వెంకటేశ్, ప్రవీణ్, కృష్ణ, దివాకర్, రాంబాబురెడ్డి, శేఖర్, మునీంద్ర, అక్షయ్, నరహరి, దిలీప్, రాము, నవీన్ పాల్గొన్నారు.

స్‌లో వర్గ పోరు

ప్రచార కార్యక్రమాల నిర్వహణ

్వల నియో
రు షురూ
తులు అవు
ఎన్నికల్లో
పై కాంగ్రెస్
యత్నాలు
స్‌కు మరో
ు ముందు
నాయకులు
లుపుకొని
ర్ నాయ
ండు వర్గా
రు కార్య
యితే పార్ట
భాగంగా

మల్లకల్ మండల కేంద్రంలో బండ్ల చంద్ర శేఖర్‌రెడ్డిపై జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అనుచరుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం వర్గ విభేదాలకు ఆజ్యం పోసినట్లయిందని స్థానిక నాయకులు ఆరోపిస్తున్నారు. అన్నీ తానై వ్యవహరించినందుకు మంచి బహుమానం అందజేశారని తన గాడ్‌ఫాదర్‌తో సీనియర్ నాయకుడు ఆవేదన వెల్లగక్కిన ట్లు సమాచారం. దాడి జరగడంపై పార్టీ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇద్దరినీ ఎన్నికలు పూర్తయ్యే వరకు సైలెంట్‌గా ఉండాలని బుచ్చగించినట్లు తెలిసింది. ఎన్నికలు అనంతరం నియోజకవర్గ బాధ్యతలు మార్పులు చేసే అవకాశం ఉందంటూ కాంగ్రెస్ నాయకులుచ ర్చించుకుంటున్నారు.

ర్థిని గెలిపించుకుందాం

ాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

మూరెడ్డి
స్ నాగర్‌క
మల్లురవిని
సందామని
అన్నారు.
బలిజపల్లి,
, దొడగుం
న్నమందడి,
యన ఎన్ని
ఈ సంద
ంచి మాట్లా
బలపర్చిన
పించాలని
్యక్రమంలో
మస్వయకర్త
టేశ్వర్‌రెడ్డి,

శ్రీనివాస్‌రెడ్డి, వెంకటస్వామి, భార్గవి, అశోక్‌రెడ్డి, సుదర్శన్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బీజేపీని గద్దె దించడమే లక్ష్యం

వనపర్తి టౌన్, మే 9: బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా యాదవులు పనిచేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్యయాదవ్, రాంచంద్రయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, రాములు, కృష్ణ ఉన్నారు.

యింబాలకుపరా మర్శ

ికి చెందిన
సాగర్ తల్లి
ందీ. విష
మ్మెల్యే ఆల
ంబ సభ్యు
రు. అలా
దెందడంతో

ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ప్రశాంత్, రామకృష్ణారెడ్డి, వడ్డె శ్రీనివాసులు, నరోత్తంరెడ్డి, శేఖర్ గౌడ్, సత్యం, గట్టయ్య, రాములు, వెంకటేశ్వర్‌రెడ్డితది తరులు పాల్గొన్నారు.

రైతు కండ్లల్లో సంతోషం నింపింది కేసీ

- **ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి**
- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ప్రత్యూష**
- **ముమ్మరంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం**

ఖిల్లాఘణపురం, మే 9: పదేండ్లలో తెలంగాణ రైతుల కండ్లలో సంతోషం నింపింది కేసీఆర్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు నెలల్లోనే రైతులను అరిగోస పట్టించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ ప్రత్యూష పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆగారం, మ హ్మదుస్నేన్‌పల్లి, వెంకటాంపల్లిలో మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఎంపీపీ కృష్ణానాయక్, సమన్వయకర్త అశోక్‌తో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన గ్రామాల్లో చెరువులు నింపి రైతులను ఆదుకొన్నది మన నిరంజన్‌రెడ్డి అని గుర్తు చేశారు. నిరంజన్‌రెడ్డి హయాంలో ఘణపురం మండలానికి సాగు, తాగునీరు ఇచ్చి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేశారన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సహకారంతో వనపర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిదన్నారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ బలపర్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకోవాల్సి ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. గ్రామాల్లోని ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నా యకులు శేఖర్‌రెడ్డి, సురేందర్, ఆంజిరె డ్డి, నిర్మలమ్మ, కాశీ నాథ్, చెన్నారెడ్డి, ఎంపీటీసీ పురుషో త్తంరెడ్డి, అమరేందర్, మహేశ్, శ్వేత, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను బురిడీ కొట్టిస్తున్న కాంగ్రెస్

వనపర్తి, మే 9: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలతో ప్రజలను మరోసారి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని బండారునగర్ కాలనీలో నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కారుగుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ నాయకులు ప్రచార సభల్లో పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించి, కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

అమరవాయిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాలరాజు, వెంకటయ్యగౌడ్, రాజశేఖర్, బాలయ్య, రామకృష్ణ, రఘునాయుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

వనపర్తి, మే 9: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని కోరుతూ పల్లె, పట్టణాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. మండలంలోని పెద్దగూడెం, కదుకుంట్ల, చందాపూర్, చిమనగుంటపల్లి, చిట్యాల, అం కూర్, రాజపేట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

అయిజ, మే 9 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ కార్యకర్తలు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం అయిజ పట్టణంతోపాటు మం డలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారనే నమ్మకంతోనే బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అభ్యర్థిగా నిలిపాడన్నారు. విద్యావంతుడిగా ఎదిగిన ప్రవీణ్‌కుమార్ ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో గలాన్ని విని పించి విద్యాసంస్థలు తీసుకురావడంలో కృషి చేస్తాడని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టాలి

అమరచింత, మే 9: తెలంగాణలో తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి మరోమారు పాల మూరు ఎంపీగా కేసీఆర్ బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటువేయాలని మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మున్సిపాలిటీలోని 2, 5వ వార్డుతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఐదు నెలల అబద్ధాల పాలనను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అమరచింతలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ప్రత్యూ

కాంగ్రెస్‌కు ఓట్లేస్తే కష్టాలు ఫ్రీ

ఆత్మకూరు, మే 9: కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే కష్టాలు ఫ్రీగా కొని తెచ్చుకున్నట్లేనని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి వేర్వేరుగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ వచ్చాకే రాష్ట్రంలో సాగు, తాగునీరు, కరెంటు కష్టాలొచ్చాయన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగలా చేసుకున్నారని గుర్తుచేశారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు.

బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తెద్దాం

వడ్డేపల్లి, మే 9 : బీఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుపర్చిందని అలాంటి పార్టీకి పూర్వ వైభవం తెద్దామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యకర్తలతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. శాం

కొంకలలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తినగర్‌లో చైర్‌పర్సన్ కరుణ
ర్డులో ఇంటింటికీ తిరుగుతూ
వృద్ధిని వివరిస్తూ కారు గుర్

చిన్నంబావి

చిన్నంబావి, మే 9: మం
లోని ఆయా గ్రామాల్లో బీ
ఇంటింటి ప్రచారం నిర్వహిం
ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ గెల
ర్తుకు ఓటు వేయాలని ప్రచా
జెడ్పీటీసీ వెంకట్రామమ్మ ఓ
ప్రభుత్వం అబద్ధాల హామీ
న్నారు. అలాంటి పార్టీకి బ్ర
న్నారు. కార్యక్రమంలో ఎం
లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు

అమరవాయిలో

మల్దకల్, మే 9: మండల
ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అ
తరపున గురువారం గ్రామా
ఇంటింటి ప్రచారం నిర్వహిం
డుతూ ఎంపీ ఎన్నికల్లో కేసీ
కుమార్ కారుగుర్తుకు ఓట
అలాగే కాంగ్రెస్ పార్టీ వార
వివరిస్తూ ఓట్లు అడిగారు. క
ల్‌రెడ్డి, తూంకుష్టారెడ్డి, మహే
టన్న, కృష్ణయ్య, తిమ్మప్ప త

స్వార్థపరుల

పెద్దమందడి, మే 9: నా
కల్లో భరతమాత ముద్దుబిడ్డ
జ్యోతి, విద్యార్థుల, నిరుద్యో
ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ
ర్ఎస్ నాయకుడు పాసుగ
గురువారం మండల కేంద్ర
ఎన్నికల ప్రచారం నిర్వహిం
ర్‌ను గెలిపించేందుకు కా
ఆయన సూచించారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- **కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్**

వనపర్తి, మే 9: పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు రానున్న 72గంటలు అత్యంత కీలకంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్‌ఫోర్స్‌మెంట్, నోడల్, సెక్టోరియల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ప్రలోభాలు పెట్టడం, డబ్బులు, బహుమతులు, విందులు, మందు పంచే ప్రయత్నాలు జరగవచ్చని.. దీనిని అరికట్టేందుకు, బాధ్యులను పట్టుకునేందుకు అధికారులు సమన్వయంతో పనిచే యాలన్నారు. ఎక్కడ చిన్న అనుమానం వచ్చినా వెంటనే పోలీసులు, కంట్రోల్ రూం, తనకు సమాచారం అందించాలన్నారు. అన్ని ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు, పోలీసు, అబ్కారీ కస్టమ్స్ అండ్ సేల్స్, ఐటీ బ్యాంకింగ్ అన్నిరంగాల అధికారులు డేగ కళ్లతో నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు నుంచి ఎక్కువ మొత్తం విత్‌డ్రా చేసిన ఖాతాదారులపై నిఘా పెట్టాలన్నారు. లిక్కర్ దుకాణాదారులు ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కేసులు పెట్టాలన్నారు. 1950, సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించేందుకు ఎన్‌పోర్స్‌మెంట్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. 48 గంటల ముందు నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రకటనలు ఇవ్వడానికి వీల్లేదని, ఈ విషయంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని డీపీఆర్‌వోను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, చలువ నీడలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేశ్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో పద్మావతి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌తో ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరి

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఓటరు ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఓటరు స్లిప్‌తోపాటు ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులను తప్పనిసరిగా ఓటర్ కేంద్రానికి



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

తీసుకెళ్లాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ గురువారం ప్రకటనలో తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకొనే సమయం పెంపు

ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ గురువారం ప్రకటనలో తెలిపారు.

నేడు అయిజలో

అయిజ, మే 9 : నాగర్
ప్రచారంలో భాగంగా శుక్ర
ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎ
అలంపూర్ ఎమ్మెల్యే విజయు
టించి, రోడ్‌షో, ఇంటింటి ప్
ఉదయం 7గంటలకు తిక్క
ణం సమీపం నుంచి ప్రచార
ట్లు బీఆర్ఎస్ శ్రేణులు తె
నాయకులు, కార్యకర్తలు పె

నేడు బీఆర్ఎస్ కా

వడ్డేపల్లి, మే 9 : పార్లమె
తినగర్‌లోని భవాని ఫంక్షన్
11గంటలకు వడ్డేపల్లి, రాజ
ఖ్య కార్యకర్తల సమావేశం
వడ్డేపల్లి శ్రీనివాసులు గురువ
ఈ సమావేశానికి ఎమ్మెల్సీ క
విజయుడు, ఎంపీ అభ్యర్థి ప్
తెలిపారు. కార్యకర్తలు పెద్
వేశాన్ని విజయవంతం చేయ

ఆరోగ్య సేవలపై అ

గద్వాలటౌన్, మే 9: కే
ర్యంలో నిర్వహించే ఆరోగ్య
కల్పించాలని ఇన్‌చార్జి డీఎం
జిల్లా కేంద్రంలోని బస్తిదవాఖ
ప్రైమరీ హెల్త్ కేర్‌పై శిక్షణ
కార్యక్రమానికి ఆమె ముఖ్
తూ.. ఆయుష్మాన్ భారత్‌ల
పన్నెండు సేవలను అందిం
తెలిపారు. ముందుగా చెవి,
మెంటల్ హెల్త్ సమస్యలపై
వ్యాధులపై ప్రజలకు అ
అలాగే ఎంఎల్‌హెచ్‌పీ డా
ఆయుష్మాన్ భారత్‌పై అవ
మంలో డిప్యూటీ డీఎంహెచ్
రాజు పాల్గొన్నారు.

వ్యవసాయ కళా
పడుతున్న

వనపర్తి, మే 9: గత
చేపట్టిన వ్యవసాయ మహి
ర్థినులు వసతులు లేక అరిగో
పక్ష ఐక్యవేదిక సభ్యులు
మండలంలోని పెద్దగూడెం
మహిళా డిగ్రీ కళాశాలలో
ఐక్యవేదిక సభ్యులు పరిశీలిం
మాట్లాడుతూ.. జిల్లాలో ఎ
ఉన్నాయని, కళాశాలను
భవనంలోకి తరలించాలని
విద్యార్థులు రేకుల షెడ్డులో
వ్యక్తం చేశారు. కళాశాల
పాములు, తేళ్లు తదితర
ఆరోపించారు. బీఆర్ఎస్
డిగ్రీ కళాశాలకు కేటాయించి
చేపట్టాలని, ప్రభుత్వం
వెళ్లాయని.. ఎమ్మెల్యే, కలె
వెనక్కి తెప్పించి, టెండర్లు
డిమాండ్ చేశారు. కార్యక్ర
సభ్యులు సతీశ్ యాదవ్, గ
శంకర్, శివకు మార్, విష్ణు,
జయంతి, శాంతి తదితరులు

మద్యం పట్టివేత

వనపర్తి టౌన్, మే 9: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న వాహన తనిఖీల్లో భాగంగా గురువారం అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రాజేందర్ తెలిపారు. నాగులపల్లి తండాకు చెందిన ముడావత్ చందు బైక్‌పై రెండు బీరు కాటన్లు, రాయల్ చాలెంజ్ విస్కీ బాటిళ్లను తీసుకెళ్తుండగా పట్టుకొని మద్యంతోపాటు బైక్‌ను సీజ్ చేశామని తెలిపారు. తనిఖీల్లో కానిస్టేబుల్స్ మన్నెం, శేఖర్, రాజు తదితరులు ఉన్నారు.

ఇరిగేషన్ అధికారికి నివాళి

గద్వాల అర్బన్, మే 9 : జిల్లా కేంద్రంలోని 21వ వార్డులో ఉన్న అసిస్టెంట్ ఇంజినీర్ ఇరిగేషన్ అధికారి మదన్‌మోహన్ మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అధికారి ఇంటికెళ్లి మదన్‌మోహన్ పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, అన్నివిధాలుగా సహాయ, సహకారం అందిస్తానని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే బండ్ల వెంట కౌన్సిలర్ నాగిరెడ్డి, మురళి, నాయకులు వేణుగోపాల్, అజయ్, మహెబూబ్ ఉన్నారు.

కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

గద్వాల అర్బన్, మే 9: ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా కార్మికులందరూ తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించిందని జిల్లా కార్మిక శాఖ అధికారి వెంకటరమణ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం వివిధ సంస్థలు, దుకాణాలు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారన్నారు.

చోరీ కేసులో జైలు శిక్ష

అలంపూర్,మే 9 : నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి అలంపూరు సర్కిల్ పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో కత్తులతో బెదిరించి చోరీకి పాల్పడిన ఘటనలో గురువారం అలంపూర్ సివిల్ కోర్టు జడ్జి కవిత నిందితుడికి ఏడాది 5నెలలు 6రోజుల జైలు శిక్షతోపాటు రూ.200 జరిమానా విధించారు. 2018లో ఈ చోరీ కేసులో మొత్తం నలుగురు వ్యక్తులు ఉన్నారు. అందరూ నేరం ఒప్పుకోవడంతో అందరికీ కోర్టు శిక్ష విధించిందని పోలీసులు తెలిపారు.



బాధితుడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న పోలీసులు

మానసిక రోగిని కాపాడిన పోలీసులు

కుటుంబ సభ్యులకు అప్పగించిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై సురేశ్, జూరాల ప్రాజెక్టు సందర్శకుల కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం ఉద్యాలకు చెందిన మహబూబ్ కొంతకాలంగా మానసిక రోగంతో బాధపడుతూ జూరాల ప్రాజెక్టులో దూకాడు. గమనించిన సందర్శకులు అమరచింత పోలీసులకు సమాచారం అందించారు. అక్కడే ఉన్న ఎస్సై, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బందితో కలిసి మత్స్యకారులు చేపలను పట్టే తెప్పలో ప్రాజెక్టులోకి దిగి మునిగిపోతున్న బాధితుడిని కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసు సిబ్బంది రాజు, అరవింద్, సహదేవుడు ఉన్నారు.

క్రీడా వస్తువులు వితరణ

గోపాల్‌పేట, మే 9: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 1నుంచి ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశారు. గురువారం ఫుట్‌బాల్ క్రీడాకారులకు పాఠశాల పూర్వవిద్యార్థి, కరాటే మాస్టర్ నిఖిల్ యాదవ్ 21 జతల షూ, టీ షర్ట్స్ రూ.10వేల విలువ చేసే క్రీడా సామగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమాకాంత్, ఉపాధ్యాయులు పూర్వవిద్యార్థిని అభినందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహనీయులకు ఘన నివాళి

ఖిల్లాఘణపురం, మే 9: మహావీర్ రాణాప్రతాప్, స్వాతంత్ర్య సమరయోధుడు గోపాలకృష్ణ గోఖలే జయంతిని గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్‌లోని సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహావీర్ రాణాప్రతాప్ గొప్ప యుద్ధ వీరుడని, మాతృభూమి కోసం చివరి వరకు పోరాడి అక్బర్ చేత కంటతడి పెట్టించిన ధైర్యశాలి అని పేర్కొన్నారు. స్వతంత్ర సమరయోధుడు గోపాలకృష్ణ గోఖలే స్వతంత్ర సంగ్రామంలో పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, ఆటో డ్రైవర్ రాజు, రమేశ్, నవీన్, పట్నం శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హిటాచీ దింపుతుండగా వ్యక్తి మృతి

ధరూరు, మే 9: లారీ మీదున్న హిటాచీ దింపుతుండగా ప్రమాదానికి గురై వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. గురువారం మధ్యాహ్నం సమయంలో మండలంలోని ద్యాగదొడ్డిలో లారీ మీద నుంచి హిటాచీ దింపుతుండగా జారిపోతున్న పలకను సరిచేయడానికి వెళ్లిన వ్యక్తి అందులో పడి మృతి చెందాడు. ఎర్రవల్లి మండలం ఆర్ గార్లపాడుకు చెందిన ఈదన్నగా గుర్తించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

బీమా సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి

గట్టు, మే 9: రైతుబీమా సొమ్మును బాధిత కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ బాసు శ్యామల కోరారు. బలిగేర రైతు చిన్న నర్సింహులు ఇటీవల మృతిచెందాడు. కాగా బలిగేరలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నర్సింహులు భార్య శాంతమ్మకు జెడ్పీటీసీ రూ.5లక్షల బీమా సొమ్ము జమ చేసి న బ